నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

బుధవారం 6 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 6, 2023 | SIDDIPET | పేజీలు : 8 PAGES




సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొండాపూర్ నాయకులు

## బాధ్యత మరింత పెరిగింది

- హామీలను నెరవేరుస్తా..
- అందరికీ అందుబాటులో ఉంటా
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- వెల్లువెత్తిన శుభాకాంక్షలు
- పూలదండలతో సన్మానించిన ప్రజాప్రతినిధులు

6



దుబ్బాక చౌరస్తా

# అభివృద్ధికే పట్టం

- కండ్లముందున్న ప్రగతిని చూసి ఆశీర్వాదం
- ఉద్యమగడ్డ దుబ్బాకపై బీఆర్ఎస్ గుబాళింపు
- బీఆర్ఎస్‌కే జై కొట్టిన ప్రజలు
- ప్రభాకర్‌రెడ్డికి పట్టం కట్టిన జనం
- అండగా నిలిచిన అన్నదాతలు, బీడీ, చేనేత, గీత కార్మికులు

**దుబ్బాక అంటే మెట్ట ప్రాంతం.** పడావు పడ్డ భూములు. ఇంకిపోయే బోర్లు. సాగునీటి కోసం తండ్లాడిన రైతాంగం. కానీ, స్వరాష్ట్రం తెలంగాణలో పరిస్థితి పూర్తిగా మారింది. ఈ ప్రాంతంలో అన్నదాతలు, బీడీ , చేనేత, గీత కార్మికుల ఆక్రందనలు చూసిన గత బీఆర్ఎస్ సర్కారు అభివృద్ధికి కృషిచేసింది. మెదక్ ఎంపీగా కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన అభివృద్ధితో దుబ్బాక నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. అందుకే ఇటీవల జరిగిన ఎన్నికల్లో కండ్ల ముందున్న ప్రగతికే ప్రజలు పట్టం కట్టారు. ఈ గడ్డపై విద్యనభ్యసించిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు రెండు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారు. తన ఎదుగుదలకు కారణం దుబ్బాక గడ్డనే అని కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. కేసీఆర్‌పై మమకారం, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై ఉన్న నమ్మకంతో ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టంకట్టారు. - దుబ్బాక, డిసెంబర్ 5

మధ్యపేజీల్లో..



కోహీర్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

## ఎల్లవేళలా అండగా ఉంటా

- కలిసిమెలిసి ముందుకెళ్దాం
- నా విజయానికి కృషిచేసిన అందరికీ ధన్యవాదాలు
- జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు
- కోహీర్‌లో ఘనంగా విజయోత్సవ సభ
- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

8

# ముసురేసింది

- ఒక్కసారిగా మారిన వాతావరణం
- ఆందోళన కలిగిస్తున్న తుఫాన్ హెచ్చరికలు
- రైతుల్లో మిగ్‌జాం గుబులు

మధ్యపేజీల్లో..

**బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం** ఉమ్మడి మెదక్ జిల్లాపై పడింది. ఒక్కసారిగా వాతావరణం మారింది. చలి తీవ్రతతో ప్రజలెవరూ ఎక్కువగా బయటకు రావడం లేదు. పనుల కోసం వచ్చేవారు స్వెటర్లు, మంకీ క్యాపులు ధరిస్తున్నారు. మంగళ వారం ఉదయం నుంచే కొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులు, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. రెండు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. - సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 5



గజ్వేల్ సమీపంలోని ముట్రాజ్‌పల్లి రింగ్‌రోడ్డుపై తడిసిన వరిధాన్యం

సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని మరోసారి రుజువైంది. శాసనసభ ఎన్నికల్లో కారు జోరు ఏ మాత్రం తగ్గలేదు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దిశానిర్దేశం, పక్కా వ్యూహాలతో కాంగ్రెస్, బీజేపీ ఎత్తుగడలకు చెక్ పడింది. ఎన్నికల ప్రకటనకు ముందే అధిష్టానం అభ్యర్థులను ప్రకటించడంతో క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టి అన్ని వర్గాల మద్దతు కూడగట్టారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో మ్యానిఫెస్టో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ఇంటింటికీ తీసుకువెళ్లారు. పల్లెలు, పట్టణాల్లో బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించారు. ఎన్నికలేవైనా ఎల్లవేళలా బీఆర్ఎస్‌కు అండగా నిలబడిన జిల్లావాసులు ఈ సారి కూడా గులాబీ జెండాకే పట్టం కట్టారు. మొత్తం ఐదు నియోజకవర్గాల్లో సంగారెడ్డిలో చింతా ప్రభాకర్, పటాన్‌చెరులో గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్‌లో మాణిక్‌రావు గెలిచారు. అందోల్, నారాయణఖేడ్ స్థానాలు కేవలం ఒక శాతం ఓటు తేడాతో కోల్పోయాయి. రాష్ట్రంలో హస్తం హవా కొనసాగినప్పటికీ, జిల్లాలో మూడు చోట్ల బీఆర్ఎస్ విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొన్నది.

- సంగారెడ్డి (నమస్తే తెలంగాణ), డిసెంబర్ 5

# కారుదే పైచేయి..

- సంగారెడ్డి జిల్లాలో పట్టునిలుపుకొన్న బీఆర్ఎస్
- పక్కా వ్యూహంతో మూడు స్థానాల్లో గెలుపు
- ఒక్క శాతం ఓటుతో రెండు చోట్ల ఓటమి
- పల్లెలు, పట్టణాలు బీఆర్ఎస్ వెన్నంటే..
- మాజీ మంత్రి హరీశ్‌రావు పక్కా ప్రణాళిక
- నాయకులు, కార్యకర్తల సమన్వయంతో వరించిన విజయం
- ఎన్నికలేవైనా గులాబీ పార్టీకే జిల్లావాసుల మద్దతు

మధ్యపేజీల్లో..



గెలుపొందిన ఎమ్మెల్యేలు



మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు)



మాణిక్‌రావు (జహీరాబాద్)



చింతా ప్రభాకర్ (సంగారెడ్డి)